ప్రజాశక్తి
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల





సూర్యలంక బీచ్‌లో

ధైర్యంగా స్నానాలు చేయొచ్చు..

- విశాఖ తర్వాత రెండో స్థానంలో ఉంది..
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా



మాట్లాడుతున్న మంత్రి రోజా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్యాటకులు ధైర్యంగా స్నానాలు ఆచరించడానికి సూర్యలంక బీచ్ సురక్షిత ప్రాంతమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. బాపట్ల జిల్లా, సూర్యలంక బీచ్‌లో మంత్రి గురువారం పర్యటించారు. పర్యాటక శాఖ ఆధీనంలో నడుస్తున్న హరిత బీచ్ రిసార్ట్‌లో మంత్రి కొంతసేపు గడిపారు. పర్యాటకులకు ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిసార్టులోని అతిథి గృహాలు, సమావేశ మందిరం, ▶ 2లో

38 మందికి సబ్జెక్టు టీచర్లుగా ఉద్యోగోన్నతి

కొనసాగుతున్న సర్దుబాటు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని 38 మందికి సబ్జెక్టు టీచర్లుగా ఉద్యోగోన్నతి లభించింది. ఉపాధ్యాయుల సర్దుబాటు కౌన్సెలింగ్ కొనసాగుతోంది. జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ ఆధ్వర్యంలో డిఆర్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సర్దుబాటు కౌన్సెలింగ్ జరిగింది. స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్, బయలాజికల్ సైన్స్, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గణితం సబ్జెక్టుకు 27 మందిని పిలువగా 9 మంది కోరుకున్నారు. బయలాజికల్ పోస్టులు 26 మందిని పిలవగా ఐదుగురు కోరుకున్నారు. సోషల్ స్టడీస్‌కు 61 మందిని పిలువగా 10 మంది కోరుకున్నారు. ఇంగ్లీషు సబ్జెక్టుకు 18 మందిని పిలువగా 14 మంది కోరుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ గణితంలో 18, బయలాజికల్ సైన్స్‌లో 20, సోషల్ స్టడీస్‌లో 51, ఇంగ్లీషులో 4 మొత్తం 93 సబ్జెక్టు పోస్టులను భర్తీ చేయాల్సి ఉందని జిల్లా విద్యా శాఖ అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్, ఉప విద్యా శాఖాధికారి అనిత రోజ్ రాణి, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్చి 13న పోలింగ్



- ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఈ నెల 16న నోటిఫికేషన్
- మార్చి 16న కౌంటింగ్
- ఇప్పటికే ప్రచారంలో ముందున్న పిడిఎఫ్ అభ్యర్థులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం గురువారం నాడు విడుదల చేసింది. దీంతో ఎన్నికల నగారా మోగింది. ఇప్పటికే పోటీకి సిద్ధమైన అభ్యర్థులు ప్రచారంలో ముమ్మరంగా ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఈ నెల 16న కలెక్టర్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్లు వేయడానికి ఈ నెల 23 వరకు గడువిచ్చారు. 24న నామినేషన్ల పరిశీలన, 27న అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొనేందుకు చివరి తేదీగా ప్రకటించారు. మార్చి 13న పోలింగ్ జరగనుంది. 16న కౌంటింగ్ చేస్తారు. గతంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణలు, తుదిజాబితాల ఖరారు వంటి ప్రక్రియలు అన్నీ చిత్తూరులోనే జరిగేవి. అయితే కొత్తగా జిల్లాల విభజన జరిగినా పాత జిల్లాల పరిధిలోనే ఈ ఎన్నికలు జరుగుతాయి.

ఇప్పటికే ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల కాగానే నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికలు ఈసారి ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎందుకంటే మండలి పునరుద్ధరణ జరిగాక ఇప్పటివరకూ ప్రజాగొంతుకగా భావించి పిడిఎఫ్ కూటమి నుంచి పోటీచేసిన అభ్యర్థులనే మండలికి పంపారు. అన్ని వర్గాల ప్రజానీకం, యువత, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకున్నారు. రాజకీయ ముద్ర లేకుండా ఉద్యోగ సంఘాల నేతలుగా ఉన్న వారికే ప్రాధాన్యత ఇచ్చారు. ఉద్యోగుల పోరాటాల్లో వీరి పాత్ర కీలకంగా ఉంది. మండలిలోనూ, బయటా జరిగే అనేక రకాల సమస్యలపై సాగే చర్చల్లోనూ పరిష్కారాలకు మార్గాలు చూపడంలోనూ కీలకపాత్ర పోషించారు. అందుకే మూడు దఫాలుగా వీరినే ఎన్నుకుంటున్నారు. ఎమ్మెల్సీలుగా విఠపు బాలసుబ్రమణ్యం ఇప్పటికే మూడు సార్లు ఎన్నికయ్యారు. ఈ సారి ఆయన వయోభారం, ఆరోగ్య కారణాల రీత్యా పోటీ నుంచి తప్పుకున్నారు. యండపల్లి శ్రీనివాసుల రెడ్డి రెండు సార్లు ఎన్నికయ్యారు. ఆయన కూడా బరిలో లేరు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వరరెడ్డి ఈ సారి పిడిఎఫ్ కూటమి నుంచి పోటీలో ఉంటున్నారు. వీరిద్దరూ ఇప్పటికే మూడు జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ప్రచారం చేపట్టారు. కాంట్రాక్టు ఉద్యోగులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, అనేక రంగాల్లో పనిచేసే గ్రాడ్యుయేట్లను కలుస్తున్నారు. సిపిఎస్ రద్దు కోసం సాగే పోరాటాల్లో పిడిఎఫ్ ఎలాంటి పాత్ర పోషించిందో తెలిసిందే. అందుకే ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ ఈ సారి కూడా పిడిఎఫ్ అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. తమ గొంతుకగా భావించి ఆదరిస్తున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు మూడు జిల్లాల్లో ప్రచారంలో ముందున్నారు. అన్ని మండలాల్లోకి వెళ్లి నిరాడంబరంగా ఓటర్లను కలుస్తున్నారు. ఎటువంటి హంగూఆర్భాటాలకు తావులేదు. సమస్యలే ఎజెండాగా తీసుకుని ముందుకు సాగుతామని చెబుతున్నారు. ఈ సారి రాజకీయ పార్టీలు కూడా వీటిని దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నాయి. వైసిపి నుంచి శ్యాంప్రసాద్‌రెడ్డి గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా బరిలో దింపారు. పాలకపక్ష నేతల ▶ 2లో



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న చుండూరి రంగారావు

కేంద్ర బడ్జెట్‌పై

పున:పరిశీలన చేయాలి

- వ్యవసాయం, ఉపాధి హామీకి నిధులు పెంచాలి
- సంయుక్త కిసాన్ మోర్చా నిరసన విజయవంతం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి, ఆహారానికి, పేద ప్రజలకు అన్యాయం చేసే కేంద్ర బడ్జెట్‌ను పున:పరిశీలించి మార్పులు చేయాలని పలువురు రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ ధర్నాకు సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశంలోని రైతాంగానికి, మధ్యతరగతి ప్రజలకు, పేదలకు వరాల జల్లు కురుస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూశారన్నారు. గత బడ్జెట్ లాగే ఈ బడ్జెట్ కూడా కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్‌గా ఉందన్నారు. ఏడాది పాటు ఢిల్లీ పరిసర ప్రాంతాలతో పాటు కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా రైతుల ఆందోళనలు ఎక్కడ ఈ బడ్జెట్‌లో ప్రతిబింబించలేదన్నారు. బడ్జెట్లో కేవలం 3.20 శాతం మాత్రమే వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించారన్నారు. గతంలో మాదిరిగా పంటలు కొనుగోలుకు గ్యారెంటీ లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకనుగుణంగా రైతు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీ అమలు చేసే పద్ధతులలో బడ్జెట్ ప్రతిబింబించలేదన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు లేవని, గ్రామీణ ప్రాంతాభివద్ధికి నిధుల కేటాయింపు ఎక్కడని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలను మరింతగా కేంద్ర ప్రభుత్వం తాకట్టు పెట్టినటువంటి పరిస్థితిని చూస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు లేవని, విశాఖపట్నం రైల్వే జోన్ ఊసు లేదన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు కేంద్ర బడ్జెట్‌లో చాలా అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర బడ్జెట్ పై పునరాలచన చేయాలన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి ఎంపీలు వెంటనే స్పందించి రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై పార్లమెంటులో తమ గళం విప్పాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి ఎగువ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.5.30 లక్షల కోట్లు నిధులు కేటాయించి రాష్ట్ర నీటి హక్కుల ప్రయోజనాలకు అన్యాయం ▶ 2లో



కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న రైతుసంఘాల నాయకులు

గుంటూరు ఛానల్‌ను పొడిగించేందుకు

నోటిఫికేషన్ ఇవ్వాలి

- భూసేకరణ జరపాలి
- కలెక్టర్‌కు అఖిల భారత రైతుసంఘాల వినతి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించే చర్యల్లో భాగంగా పర్చూరు మండలానికి నోటిఫికేషన్ ఇచ్చి, భూసేకరణ ప్రక్రియను ప్రారంభించి.. నిధులు కేటాయించి 50 గ్రామాల ప్రజలకు సాగు నీరు, తాగు నీరు అందించాలని కోరుతూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బాపట్ల కలెక్టర్ విజయ కృష్ణన్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని రైతులు, సామాన్య ప్రజలు సాగునీరు, తాగు నీరు కోసం 85 సంవత్సరాల నుంచి పోరాడుతున్నారన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపు ద్వారా పర్చూరు, చిలకలూరిపేట, ఎడ్లపాడు, కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాల పరిధిలోని 50 గ్రామాలకు చెందిన 48 వేల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు లభిస్తాయన్నారు. దీర్ఘకాలంగా ఈ ప్రాంత ప్రజానీకం, రైతులు అతివృష్టి లేదా అనావృష్టితో ఇబ్బందులు పడుతున్నారని, పూర్తిగా వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని, నల్లమడ వాగులో పట్టణ వ్యర్థాలు, మురుగునీరుతో, కలుషితమైన నీటితో సాగు చేయడం వల్ల పొలాలు చవుడుబారిపోతున్నాయని తెలిపారు. వెంటనే పర్చూరు మండలానికి భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని, సత్వరమే గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమం లో నల్లమడ రైతు సంఘం నాయకులు నరిశెట్టి ఆచార్యులు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, ఎల్‌వి నాగేశ్వరరావు, జగన్నాథం, నర్రా శ్రీను, మానవ సాంబశివరావు, మానుపాటి కిషోర్, ముద్దన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై పున:పరిశీలన చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసే పద్ధతిలో వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ధర్నా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చుండూరు రంగారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి రూ.1.87 లక్షల కోట్లు, ఆహారానికి రూ.2.28 లక్షల కోట్లు, ఎరువుల సబ్సిడీలకు రూ.2.20 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన ఎంపీలు రైతులకు రైతు కూలీలకు పేద వర్గాలకు జరుగుతున్న బడ్జెట్ కేటాయింపులపై పార్లమెంటులో మాట్లాడి ఒత్తిడి తెచ్చి బడ్జెట్ కేటాయింపులను పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.కె మాబు, వి.బాలకోటయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, ఏపి రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చొప్పర సాగర్, ఆచార్య రంగా కిసాన్ సంస్థ నాయకులు మండవ శ్రీనివాసరావు, విప్లవ యువజన సంఘం నాయకులు బి సుబ్బారావు, బహుజన సంఘం నాయకులు మిరియం అంజిబాబు, పరిటాల కోటేశ్వరరావు, ఉప్పుతోని ప్రకాష్‌రావు, గాలం సుబ్బారావు, మారెళ్ళ శేష సాయి, పెంట్యాల హనుమంతరావు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతులు పాల్గొన్నారు..

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కొండపి : హైవోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం(హెచ్‌విడిఎస్) ప్రాజెక్టు ద్వారా మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ రైతుల కోసం 120 ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ ఎఇ కుంచాల కోటయ్య తెలిపారు. మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో హెచ్‌విడిఎస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నర్సారెడ్డి, గ్రామ నాయకులు రావెళ్ల రాజీవ్ , శ్రీనివాసరావు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

సూర్యలంక బీచ్‌లో ధైర్యంగా స్నానాలు చేయొచ్చు

(మొదటిపేజీ తరువాయి)

అందుబాటులో ఉన్న వనరులను మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సూర్యలంక బీచ్‌ని సుందరంగా తీర్చిదిద్దుతూ మరింత అభివద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో విశాఖపట్నం బీచ్ తర్వాత రెండో స్థానంలో సూర్యలంక బీచ్ ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. ప్రతివారం సెలవుదినాల్లో సుమారుగా 15 వేలమందికి పైగా పర్యాటకులు సూర్యలంక బీచ్‌కు వస్తున్నారని వివరించారు. కార్తీకమాసం వంటి పండుగ సమయాల్లో 1.5 లక్షల మంది ప్రజలు తీం ప్రాంతానికి చేరుకుని పూజలు నిర్వహిస్తారన్నారు. సముద్ర స్నానాలు ఆచరించడం ఇక్కడ ప్రత్యేకత అని చెప్పారు. ప్రస్తుతం మూడు ఎకరాల విస్తీర్ణంలో 34 గదులతో రిసార్ట్ నడుపుతున్నామన్నారు. వారాంతంలో సందర్శకులకు అవి చాలడం లేదని, పర్యాటకుల నుంచి డిమాండ్ అధికంగా ఉందన్నారు. హైదరాబాద్ వంటి నగరాల నుంచి కూడా సూర్యలంక ప్రాంతానికి ప్రజలు అధికంగా వస్తున్నారని తెలిపారు. సూర్యలంక బీచ్ వద్ద పర్యాటక శాఖకు ఎనిమిది ఎకరాల భూమి ఉందన్నారు. ఆ భూమిలో బహుళజాతి హెూటళ్లు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అభివద్ధి పనులకు త్వరలో భూమిపూజ చేస్తామన్నారు. కోవిడ్ విపత్తుతో గడిచిన రెండేళ్లుగా ప్రపంచమంతా పర్యాటకరంగం కుదేలయ్యిందన్నారు. ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకుని పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ఏ.డి. మల్లిరెడ్డి, ఆర్.డి. శ్రీనివాసరెడ్డి, జిల్లా పర్యాటక శాఖ ఇన్‌ఛార్జి అధికారి పి. సురేష్, బాపట్ల ఆర్.డి.ఓ. జి.రవీందర్ పాల్గొన్నారు.

మార్చి 13న పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

చుట్టూ తిరుగుతున్నారు. అధికారం ఉందనే ఆశ తప్ప క్షేత్రస్థాయిలో వీరి ప్రచారం నామమాత్రంగా ఉంది. సచివాలయ వ్యవస్థతో ఎన్నికల్లో నెగ్గాలనే ఆలోచన చేస్తున్నారు. ప్రలోభాలే వీరి ఎజెండా తప్ప ఇంకొకటి కనిపించడం లేదు. ఉద్యోగుల ఓట్లు ఆశించడానికి కూడా ఇప్పుడు వీరికి అవకాశం లేకుండా పోయింది. ఎందుకంటే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ వైఖరే ఇందుకు కారణం. భగ్గుమంటున్నారు. తెలుగుదేశం నుంచి కంచర్ల శ్రీకాంత్ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. ఈయన కూడా పార్టీపైనే ఆధారపడి ఎన్నికలపై దృష్టి సారించారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల తోనే ఎన్నికల క్యాంపు నడుపుతున్నారు. కేవలం పార్టీపరంగానే ఓటర్లపైనే ఆయన ఆశలు పెట్టు కున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులపై వైసిపి, టిడిపి అభ్యర్థులు పోటీకి దిగుతున్నారు. పిడిఎఫ్ ఎజెండా ప్రజా సమస్యలు. పార్టీల పరంగా దిగే అభ్యర్థుల ఎజెండా రాజకీయకోణమే.. పదవుల కోసమే బరిలోకి దిగుతున్నారు. ఓటర్లు కూడా రాజకీయ కోణంలో కాకుండా తమ పక్షాన నిలబడే పిడిఎఫ్ అభ్యర్థులనే ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని మేధావులు విద్యావేత్తలు, విశ్లేషకులు తదితరులు సూచిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, NARASARAOPET, IP.No. 13/2023

Between

Abburi Naga Malleswara Rao - Petitioner

Vs

1. Janga Ramanaiah
2. Kola Venkateswaramma
3. Ravipati Anjamma
4. Yedla Anjaiah
5. Yedla Venkatesh
6. Yedla Anil
7. Kunda Daveedu
8. Kunda Raju
9. Nayudpalem Anjaiah
10. Thammuluri Triveni
11. Sayyad Malin
12. Munnangi Vamsireddy
13. Reddy Udaya Lakshmi
14. Tella Vijetha
15. Kona Sivamma
16. Bodarula Venkayamma
17. Lanka Venubabu
18. Aare Krishna Reddy
19. Munnangi Sivamma
20. Atluri Anjamma
21. Kalli Raghava Reddy
22. Tati Murali Krishna

.... **Respondents**

పై నెంబరు ఐ.పి. దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్స్‌పై ఐ.పి.దాఖలు చేసి సదరు పిటీషనర్‌ను ఇన్సాల్వెన్సీగా డిక్లేర్ చేయమని కోరియున్నాడు. సదరు ఐ.పి.లో చూపబడిన రెస్పాండెంట్స్ కానీ, ఇంకా ఇతరులకు ఎవరికైనా ఐ.పి.దావా విషయం తెలిసి ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 01-03-2023 తేదీన ఉదయం 10.30 గం.లకు మీరు (రెస్పాండెంట్లు) గాని, మీ న్యాయవాది గాని హాజరు కాబడి మీ ఆక్షేపణలను తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో..)

వాయిదా తేది 01-03-2023 ఉ. గం.10.30 లకు నరసరావుపేట.

సింధుకూరి శ్రీనివాసరావు
ఎస్.కె.అఫీజున్నీసా
యం. గీతా భవాని
అడ్వకేట్స్, నరసరావుపేట.

మంత్రిని కలిసిన 'సూరగాని'

ప్రజాశక్తి- చీరాల



మంత్రికి బొకే అందజేస్తున్న సూరగాని నరసింహారావు

చీరాల మండలం రామకష్ణాపురం పంచాయతీ పరిధిలోని కిరాణా మర్చంట్స్ అసోసి యేషన్ కల్యాణ మండపంలో ప్రముఖ వ్యాపారి పత్తి సుబ్బారావు కుమార్తె వివాహ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చీరాల వైసిపి నాయకుడు సూరగాని నరసింహారావు మంత్రి విశ్వరూప్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశాడు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

లింకు డాక్యుమెంట్ పోయింది

ప్రకాశంజిల్లా ఒంగోలు నగర కాపురస్తురాలు అయినా కారుమూడి ఈశ్వరి దేవి భర్త నారాయణరెడ్డి లకు చెందిన లింకు డాక్యుమెంట్ పోయింది తేది 03.02.2023 న చిలకలూరిపేట నుండి ఒంగోలు కి వచ్చినప్పుడు ఆర్టీసీ డిపో ఆవరణలో లింక్ డాక్యుమెంట్ ఉన్న బ్యాగు పోయినది లింకు డాక్యుమెంట్ నెంబర్ 530/1995 దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
కారుమూడి ఈశ్వరిదేవి
భర్త నారాయణరెడ్డి
Door No: 8-397,సూర్య టవర్స్,
ప్లాట్ నెంబర్ G1 సుందర్‌నగర్,
మంగమూరు రోడ్డు, ఒంగోలు
సెల్ : 9703268258

ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

బాపట్ల జిల్లా చీరాల పట్టణం పేరాల వాస్తవ్యులు పులి రవికుమార్ (లేటు)S/o కోటేశ్వర రావు కి చెందిన గుంటూరు జిల్లా పెదకాకాని వద్ద ఉన్న సర్వేనెంబర్ : 649/A లో ఉన్న డాక్యుమెంట్ నెంబర్ 6364 లో 200 చదరపు గజాల స్థలానికి సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంటు ది 15-12-2022 న బాపట్ల నుండి చీరాలకు ఆటోలో వెళుతుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది మా చిరునామాకు తెలియజేయవలసినదిగా ప్రార్ధన

ఇట్లు
పులి పద్మావతి
W/o రవికుమార్ (లేటు)
జక్కావారి వీధి పేరాల
చీరాల బాపట్ల జిల్లా
సెల్ నెం: 9603333170

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 2/2022

కొండుపల్లి సురేష్‌రెడ్డి ......వాది

యెదరి

సాలువ పెద్ద వెంకటయ్య అలియాస్ వెంకటయ్య .... ప్రతివాది

<u>ప్రతివాది చిరునామా</u>

సాలువ పెద్ద వెంకటయ్య అలియాస్ వెంకటయ్య తండ్రి వెంకటయ్య అలియాస్ పెద్ద వెంకటయ్య, హిందూ, వ్యవసాయం, వయస్సు 61 సంవత్సరాలు, పందిళ్ళ పల్లి గ్రామము, బెస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది మీ పై దావా పరిహారంలకు డిక్రీ కోరుచూ దావాను దాఖలు చేసియున్నందున మీకు సమను నిమిత్తం 22-02-2023 వ తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 22.02.2023 ఉదయం గం 10.30 నిమిషములకు మీరు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పు కోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం జరుగుతుందని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 22-02-2023

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ / వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 20/2022
in
O.S.NO 2/2022

కొండుపల్లి సురేష్‌రెడ్డి ....పిటిషనర్/వాది

యెదరి

సాలువ పెద్ద వెంకటయ్య అలియాస్ వెంకటయ్య ......రెస్పాండెంట్/ప్రతివాది

<u>రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా</u>

సాలువ పెద్ద వెంకటయ్య అలియాస్ వెంకటయ్య తండ్రి వెంకటయ్య అలియాస్ పెద్ద వెంకటయ్య, హిందూ, వ్యవసాయం, వయస్సు 61 సంవత్సరాలు, పందిళ్ళ పల్లి గ్రామము, బెస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో పిటిషనర్ / వాది మీ పై పిటిషన్ పరిహారంలకు డిక్రీ కోరుచూ దావాను దాఖలు చేసియున్నందున మీకు నోటీసు నిమిత్తం 22-02-2023 వ తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 22-02-2023 ఉదయం గం 10.30 నిమిషములకు మీరు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానం జరుగుతుందని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 22-02-2023

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ / వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

OS.160/2011

Between:

Adella Naveen Kumar .....Plaintiff

V/S

Adella Mastana Rao, and others .....Defendents.

D8) Gona Sujatha W/o SubbaRao
D/o Late Dasari BalaRamaMurthy.
Islampet of Bapatla Town,Bapatla JCJC

పై నెంబరు దావా పరిహారములు కోరుచు దావా దాఖలు చేయగా అందు 8వ ప్రతివాదికి దావా సమును జారీ చేయు నిమిత్తం 8వ ప్రతి వాది అయిన మీకు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం 28-2-2023వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున సదరు వాయిదా రోజున మీరు గాని మీ తరఫు ప్లీడరు గారి ద్వారా కానీ పై కోర్టు ఎదుట ఉదయం 10:30 గంటలకు హాజరు కావలసియున్నది. లేనియెడల మీ పరోక్షమును తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ 28-2-2023.

నంబూరి నరసింహారావు,
బిళ్ళా కమల్ కుమార్,
వాది తరఫున అడ్వకేట్స్,
బాపట్ల.

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No: 152/19

ఇందుర్తి లక్ష్మీకుమారి వగైరా .....వాదులు

మరియు

పొత్తూరి ప్రసాద్ వగైరా ....ప్రతివాదులు

To

D2

రంగిశెట్టి శ్రీనివాస్, S/o శ్రీలక్ష్మి ,డోర్ నెంబర్ 21-30-219 తూర్పుపాలెం శివాలయంబజారు కొత్తపట్నం బస్టాండ్ దగ్గర, ఒంగోలు

పై దావాలోని వాదులు మీపై దావా దాఖలు చేయగా నీ నోటిసు నిమిత్తం తేదీ 24 -2-2023 దికి వాయిదా అయివున్నది కావున నీకు ఏమైనా ను ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట ఆరోజు ఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరయ్యి ఆక్షేపణలు తెలియజేసుకునవలెను లేనియెడ ల నీ పరోక్షమున తీర్మానించబడును

ఇట్లు
జి.చంద్రశేఖర్
వాదుల తరపు న్యాయవాది
ఒంగోలు

<u>వేలం నోటీసు</u>

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 308/ 2015
OS No : 285/2013

పారా రమాదేవి ....డి.హెచ్.ఆర్

వర్సెస్

పారావెంకట నరసయ్య ....జె.డి.ఆర్

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై కోర్టు వారి ఎదుట తేదీ 01.03.2023 న ఉదయం 10:30 కి బహిరంగ వేలం జరుగును. ఈ వేలంలో ఎవరైనా పాల్గొనవచ్చును.

<u>**షెడ్యూలు**</u>

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్టా రు టంగుటూరు గ్రామం డోర్ నెంబర్ 5/76 128చ. అందులో పెంకుటిల్లు 324 చ. ఆ .గల హద్దులు

తూర్పు : యాళ్లమూడి పిచ్చమ్మ వగైరాలు
దక్షిణం : చుండూరి సుబ్బమ్మ వారి కుమారులు
పడమర : రావూరి వెంకటేశ్వర్లు వగైరాలు
ఉత్తరం : పంచాయతీ బజారు మరియు రావూరి వెంకటేశ్వర్లు

డి.హెచ్.ఆర్ విలువ రూ : 200,000/-
అమీనా విలువ రూ : 300,000/-
మార్కెట్ విలువ రూ : 42,14000/-
వేలం వాయిదా : 01.03.2023

ఇట్లు
గంటా శ్రీనివాసరావు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
జిల్లా కోర్టు ఎదురు, గోల్డెన్ టవర్స్
ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No : 317/2019
In
OS No : 87/16

1. జమ్మిగుంపుల రామయ్య, Died his LRs
2. జమ్మిగుంపుల పిచ్చమ్మ .... పిటీషనర్లు/వాది

Vs

1. పెమ్మసాని పిచ్చమ్మ మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్

టు,

ఆర్5) జమ్మిగుంపుల పెద్దనాగయ్య,తండ్రి: రామయ్య
ఆర్6) జమ్మిగుంపుల చిన్ననాగయ్య,తండ్రి: రామయ్య

<u>**అందరి నివాసం:**</u>

జమ్మిదోర్నాల, పెద్దదోర్నాల మండలం.

పై నెంబరు ఐ.ఎ. 317/2019 ఇన్ ఓ.ఎస్. 87/16 కోర్టు వారు ఆర్5 అండ్ ఆర్6 లకు నోటీసులు ఎన్ని పర్యాయములు జారీ చేసిననూ అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 14-02-2023న స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 14-02-2023 ఇట్లు

మార్కాపురం **ఇ.శారద,**
అడ్వకేట్, మార్కాపురం.


మార్కాపురంలో భారీ అగ్ని ప్రమాదం

పూర్తిగా కాలిపోయిన హార్డ్‌వేర్ దుకాణం ● ఐదంతస్తుల భవనానికి వ్యాపించిన మంటలు ● రూ. 2 కోట్లకు పైగా నష్టం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శివాలయం వీధిలోని శ్రీనివాస హార్డ్‌వేర్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఐదంతస్తుల భవనం అంతటా మంటలు చెలరేగాయి. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి సమయంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. తడికమళ్ల సుబ్రహ్మణ్యం రోజు మాదిరిగా వ్యాపారం ముగించుకుని దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి దుకాణంలోని నుంచి మంటలు కనిపించాయి. దట్టమైన పొగ రావడాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది సమాచారం అందించారు. అప్పటికే దుకాణం కలిగిన కింద అంతస్తులో ప్రారంభమైన మంటలు ఐదవ అంతస్తుకు చేరాయి. దుకాణంలో హార్డ్‌వేర్, పెయింట్ ఉండటంతో మంటలకు ఆజ్యం పోసినట్లైంది. పెద్ద ఎత్తున ఎగిసి పడుతున్న మంటలకు శివాలయం వీధిలోని ప్రజలు రాత్రంతా జాగారం చేశారు. ప్రమాదం గురించి తెలుసుకున్న మార్కాపురం సిఐ ఎం భీమానాయక్, పట్టణ ఎస్ఐ ఎ శశికుమార్ సహాయక చర్యలు చేపట్టారు. సమీప గృహాల వారందరినీ ఖాళీ చేయించారు. ఇళ్లలోని వంటగ్యాస్ సిలెండర్లను బయటకు తీసుకొచ్చి దూరంగా ఉంచారు.

ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అగ్నిమాపక కేంద్రం అధికారి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఐదు అంతస్తుల్లోని హార్డ్‌వేర్ సామగ్రి, పెయింట్ మంటల్లో కాలి ఎందుకూ పనికి రాకుండా పోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు.



మంటల్లో భవనం

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-మద్దిపాడు

జాతీయ రహదారిపై మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు సర్వీస్ రోడ్డు పక్క గుంటలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ టి శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సరావుపేట మండలం, మొలకలూరుకు చెందిన తుపాకుల నాగభూషణం(32) అనే సాఫ్ట్ వేర్ ఇంజనీరుకు 16-10-2021వ తేదీన గుంటూరుకు చెందిన మల్లికతో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అయితే ఇరువురి మధ్య సఖ్యత లేకపోవడం వలన తనకు విడాకులు కావాలని మల్లిక కోరడంతో పరస్పర అంగీకారంతో భర్త నుంచి రెండు రోజుల క్రితం విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి నాగభూషణం మానసికంగా ఆలోచిస్తున్నాడు. బుధవారం తన స్కూటీపై జరుగుమల్లి మండలం నర్సింగేడు వద్ద గల శనేశ్వర్ ఆలయం వద్దకు వెళ్లి వస్తానని ఉదయం 6-30 గంటలకు బయలుదేరాడు. గురువారం మధ్యాహ్న సమయంలో ఫోను చేయగా స్విచ్ ఆఫ్ అయి ఉన్నట్లు మృతుని తండ్రి తెలిపినట్లు వెల్లడించారు. మృతుని తండ్రికి అనుమానం వచ్చి తన స్నేహితులతో వెతుకులాడుతూ వస్తుండగా మృతుని వాహనం ఘటన స్థలం వద్ద నిలిపి ఉండటంతో అనుమానం వచ్చి చూడగా కుంటలో పడి మరణించి ఉన్నట్లు తెలిపారు. నాగభూషణం మరణం పట్ల తనకు ఎలాంటి అనుమానాలు లేవని, మానసిక వ్యథతో మృతి చెందినట్లు అతడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



రేషన్ బియ్యం పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

జిల్లా వ్యాప్తంగా రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా ఈ నెల 7న పిసిపల్లి మండలం రామాపురం గ్రామ సమీపంలో ఆక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా మార్కాపురం మండలం రాయవరం గ్రామ సమీపంలోని శ్రీ వాసవీ రైస్ మిల్ నుంచి పిడిఎస్ బియ్యాన్ని తీసుకొని నెల్లూరు జిల్లా తరలిస్తున్నట్లు చెప్పాడు. దీంతో అప్రమత్తమైన విజిలెన్స్ అధికారులు హుటాహుటిన అదేరోజు మార్కాపురం మండలం రాయవరంలోని రైస్‌మిల్లును తనిఖీ చేసేందుకు వెళ్లారు. మిల్లులకు తాళాలు వేసి ఉంటంతో రెవెన్యూ సిబ్బందిని కాపలా పెట్టారు. గురువారం ఉదయం మళ్లీ రాయవరం గ్రామంలోని శ్రీవాసవీ రైస్ మిల్లు వద్దకు విజిలెన్స్ డిఎస్‌పి అశోకవర్దన్ బృందం వెళ్లింది. రైస్ మిల్లును లీజు తీసుకుని నిర్వహిస్తున్న హనమంతరావు కోసం గాలించారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో రైస్‌మిల్లు అసలు యాజమాని పేరం వెంకట రామమోహనరావును పిలిపించి తాళం తీయించారు. మిల్లులో 89 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డిఎస్‌పి అశోకవర్దన్ మాట్లాడుతూ మార్కాపురం పట్టణానికి చెందిన పబ్బిశెట్టి హనుమంతరావు అనే వ్యక్తి అతని భార్య పేరుతో రైస్‌మిల్లును లీజు తీసుకుని రేషన్ బియ్యం అక్రమ దందాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేయనున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్ఐ వెంగళరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



బియ్యంను స్వాధీనం చేసుకున్న అధికారులు

పంట నమోదు చేయించుకోండి

ప్రజాశక్తి-బల్లికురవ

రబీలో పంట సాగు చేసిన రైతులు అందరూ రైతుభరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఏడిఏ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని గుంటుపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులతో మాట్లాడారు. రైతు భరోసా సిబ్బందితో ఈ నెల 15వ తేదీ లోపు పంట నమోదు చేయించుకొని ఈకేవైసి వేయాలని మండల వ్యవసాయాధికారి కుమారి తెలిపారు. పంట నమోదు చేయించుకుంటేనే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేయబడే పథకాలకు అర్హులవుతారన్నారు. అలాగే ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద లబ్ది పొందుతున్న రైతులకు 13వ విడత పెట్టుబడి సహాయం రైతుల ఖాతాలకు జమ కావాలంటే రైతులు తప్పకుండా ఈకేవైసి చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి పావని, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మామిడి తోటల్లో సస్యరక్షణ చేపట్టాలి

ప్రజాశక్తి-వేటపాలెం

మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని చీరాల సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ ఉషారాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో తోటబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి మాట్లాడుతూ జిల్లా ఉద్యాన అధికారి ఆదేశాల మేరకు మామిడి తోట బడి కార్యక్రమం నిర్వహించారన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలు, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. రైతులకు ఉద్యాన, అనుబంధ సంస్థల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐ కాశీవిశ్వనాథం, విహెచ్ఎ రాజేష్, వివిఎ చెన్నయ్య పాల్గొన్నారు.

ఆశా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 2 ఆశా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి అంజలి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకొల్లు-1, వంకాయలపాడు సచివాలయాల పరిధిలో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు 25 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కనీసం పదో తరగతి పరీక్ష పాసై ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 11వ తేదీలోపు దరఖాస్తులు సిహెచ్‌ఓ కోటేశ్వరరావుకు అందజేసి రశీదు పొందాలని అంజలి సూచించారు.



నాగండ్లలో జరిగిన రావిపూడి జయంతి సభలో మాట్లాడుతున్న మేడూరి సత్యనారాయణ

రావిపూడి ఆశయ సాధనకు కృషి: మేడూరి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రావిపూడి వెంకటాద్రి ఆశయ సాధనకు కృషి చేయాలని రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ అధ్యక్షులు మేడూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో గురువారం జరిగిన రావిపూడి వెంకటాద్రి జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వెంకటాద్రి రచనలు ప్రపంచమంతటా వ్యాపించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం రావిపూడి రచించిన మరపురాని ముచ్చట్లు గ్రంథాన్ని కుర్రా హనుమంతరావు ఆవిష్కరించారు. రావిపూడి రచించిన హేతుత్వం-మతతత్వం షేక్ బాబు ఆవిష్కరించారు. మేడూరి సత్యనారాయణ రచించిన హేతువాద మానవవాద ఉద్యమ మార్గదర్శి రావిపూడి వెంకటాద్రి గ్రంథాన్ని షేక్ దరియావలి ఆవిష్కరించారు. కేరళకు చెందిన భారత హేతువాద సంఘం వైస్ చైర్మన్ శ్రీనిపట్టతానం, రావిపూడి జయంతి, కెకె రాధాకృష్ణన్, రావెల సాంబశివరావు, కరి హరిబాబు, కె శ్రీనివాసాచారి, ఆడియాల శంకర్, అబ్దుల్ కలాం, రేజేటి వెంకటేశ్వర్లు, కరణం రవీంద్రబాబు, వీరగంధం ఆంజనేయులు, భగీరథ, సిహెచ్ కోటేశ్వరరావు, కాకి రాజశేఖర్‌లతో పాటు వెంకటాద్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఆత్మహత్య చేసుకున్న సౌజన్య (ఇన్‌సెట్‌లో) సౌజన్య (ఫైల్)

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-అద్దంకి: మహిళ ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన తొట్టెంపూడి సౌజన్య(37) కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ ఘాతకానికి పాల్పడినట్లు చర్చించుకుంటున్నారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సీఐ ఎం రోశయ్య, ఎస్ఐ సమందర్ వలి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అంతర్ రాష్ట్ర దొంగను ఇంకొల్లు పోలీసులు అరెస్టు చేశారు. ఇంకొల్లు ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్ తెలిపిన వివరాల ప్రకారం పేర్నమిట్ట గ్రామానికి చెందిన తన్నీరు మధుబాబు ఇంకొల్లు మండలం కొణికి గ్రామంలోని 2 ఇళ్లలో, పావులూరు గ్రామంలో ఒక ఇంట్లో దొంగతనం చేశాడు. గత 5 నెలల నుంచి పరారీలో ఉన్నాడు. నిఘా ఉంచిన పోలీసులు మధుబాబును ఇంకొల్లు సినిమాహాలు సెంటర్‌లో పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న బైకు, 23 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 గ్రాముల వెండి పట్టాలు, రూ.5 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసిన పోలీసులను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.



పర్చూరులో డ్రైనేజీని పరిశీలిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

పర్చూరులో ఆమంచి పర్యటన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరులో మురుగు నీటి నిల్వలు లేకుండా ఉండేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని వైసిపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అధికారులను ఆదేశించారు. పర్చూరులో ఆయన గురువారం పర్యటించారు. 1వ వార్డులో ఎస్‌టిలతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చెరువు అభివృద్ధికి ఆహ్లాదకరంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. ఫిల్టర్ బెడ్లు ఎందుకు పని చేయటం లేదని ప్రశ్నించారు. గ్రామంలో నీటి వినియోగం పెరిగినందున ఆమేరకు ఫిల్టర్ చేసే సామర్థ్యం లేదని ఏఇ బ్రహ్మయ్య వివరించారు. జలజీవన్ మిషన్ నిధులతో పర్చూరులో నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పర్చూరు నుంచి చిలకలూరిపేట వ్యవసాయ పనులకు వెళ్లే రోడ్డు అభివృద్ధి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు చెప్పారు. అంబేద్కర్ నగర్, ఇందిరాకాలనీలలో మురుగు నీటి సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. ముందుగా బొమ్మల సెంటర్‌లోని విగ్రహాలకు ఆమంచి పూలమాల వేసి నివాళులర్పించారు. గజమాలతో ఆమంచికి స్వాగతం పలికారు. ఆయన వెంట ఎంపిపి మేకా ఆనందకుమారి, నీరుకట్టు వాసుబాబు, సర్పంచ్ మల్లా అంజమ్మ శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కోట ప్రసన్న శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ కె అప్పారావు, మాజీ ఎంపిపి కోట హరిప్రసాద్, గాదె సురేష్, లంకా శివ, నాగమణి, కాలేషా, తోకల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ● ఆసిల్ బ్రీడ్ 100 యూనిట్ల పెరటికోళ్ళు పంపిణీ

ప్రజాశక్తి-కర్లపాలెం

మహిళలకు అదనపు ఆదాయం పెంచే ఉద్దేశంతో ఆసిల్ బ్రీడ్ 100 యూనిట్ల పెరటికోళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. గురువారం కర్లపాలెం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ క్రాంతిపథం సౌజన్యంతో మహిళా సంఘాలకు ఆసిల్ బ్రీడ్ 100 యూనిట్ల పెరటికోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని, మహిళలను లక్షాధికారులను చేయాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, అమ్మఒడి, కళ్యాణమస్తు, జగనన్నతోడు, జగనన్న గృహ నిర్మాణం, 20 లక్షల రుణ వసతి లాంటి జీవనోపాధి మెరుగు పథకాలతోపాటు కుటుంబ ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎపిఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదమహిళలు రక్తహీనత, పౌష్టికాహార లోపంతో కౌమార దశ బాలికలు బాలింతలు, గర్భిణులు బాధపడుతున్నట్లు గుర్తించి వారికి పౌష్టికాహారంతోపాటు అదనపు ఆదాయం పొందే ఉద్దేశంతో 60 గుడ్లు పెట్టే అసీల్ జాతి కోళ్లను 9 పెట్టలు, 3 పుంజులు, 30 కేజీల దాణా, మెడిసిన్‌తో కూడిన యూనిట్‌ను రూ.4,800కు అందిస్తున్నట్లు తెలిపారు. పెరటిలో పెరిగే వీటివల్ల ఆరోగ్యంతోపాటు అదనపు ఆదాయం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎలీషాబాబు, ఎంఎస్ ప్రెసిడెంట్ సిహెచ్ ధనలక్ష్మి, ఎంఎస్ ట్రెజరర్ ఎస్‌కె నసీమా, సిసిలు లక్ష్మి, సోమేశ్వరి, శివకోటేశ్వరరావు, ఎంపీపీ యారం వనజ, ఉపాధ్యక్షులు పి సుబ్బారావు, మండల వైసిపి కన్వీనర్ డి సీతారామిరెడ్డి, ఎంపీటీసీలు తాండ్ర సాంబశివరావు, ఆసీఫ్ ఆలీ, మండల వైసీపీ నాయకులు పేరాల వెంకట సురేష్, మందపాటి పరమానంద కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



మహిళలకు పెరటికోళ్ళు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి



నూతన కమిటీ నాయకులు

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అద్దంకి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అద్దంకి మండలం కమిటీ ఎన్నిక స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. కమిటీ అధ్యక్షులుగా ఇట్టా రామారావు, ప్రధాన కార్యదర్శిగా బేతాల పూర్ణచంద్రరావు, సహాధ్యక్షులుగా దేవరకొండ శ్రీధర్, కోశాధికారిగా దామా రామాంజనేయులు, సంఘం గౌరవ అధ్యక్షులుగా మస్తాన్‌వలి ఎన్నికయ్యారు. సంఘ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని జిల్లా కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బాబురావు, పి హరిబాబు, సోమేపల్లి హనుమంతరావు, సర్వేశ్వరావు, గంగాధర్, చంద్రశేఖర్, పీర్ సాహెబ్, బ్రాహ్మాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ఇదేమి ఖర్మ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

భట్టిప్రోలులో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులోని 14వ వార్డు సంకటి వారి వీధిలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' అనే నినాదంతో ఇంటింటటీ తిరిగి సమస్యలు గుర్తించారు. గ్రామ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి టిడిపి నాయకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పాల్గొని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పెంచిన నిత్యావసర ధరలు పెరిగి పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అన్ని రకాల సంక్షేమ పథకాలు దూరం చేశారని ఆరోపించారు. అధ్వాన రహదారులు దర్శనమిస్తూ అభివృద్ధిని దూరం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, కంభం సుధీర్, అధిన బసవ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న కోన రఘుపతి

రోడ్లు వెడల్పు చేయండి సారూ..

ఎమ్మెల్యే కోన రఘుపతికి విన్నవించుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

మా గ్రామంలో రోడ్లు వెడల్పు చేయండయ్యా అంటూ అలకాపురం గ్రామస్థులు గడప గడపకూ కార్యక్రమానికి వచ్చిన ఎంఎల్‌ఎ కోన రఘుపతికి విన్నవించుకున్నారు. అభివృద్ధి అనేది ఎలా ఉంటుందో అని ప్రజలకు తెలియచేసిన మీరు మా గ్రామాన్ని కూడా అలాగే అభివృద్ధి చేయాలని మండేవారిపాలెం గ్రామ ప్రజలు ఆయనను కోరారు. ఎప్పుడో వేసిన రోడ్లు పల్లమై వర్షపు నీరు నిల్వ ఉంటోందని, అవి మెరక చేయాలని సూచించారు. అనంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తన సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ గంగరాజును కోన రఘుపతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాజీ, ఉపాధ్యక్షుడు రామరాజు, కృపానందం, సర్పంచ్ గంగరాజు, మండే విజయ్, గోవతోటి విజయ్, బడుగు ప్రకాష్, శివారెడ్డి, దేవేందర్ రాజు, సుబ్బారావు, కోటిరెడ్డి, ప్రసన్న రాజు, సీతయ్య, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాలను పరిశీలించిన డిపిఆర్ఓ

ప్రజాశక్తి-పర్చూరు: ఇంకొల్లు మండలంలోని వంకాయలపాడు సచివాలయంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి మోహనరాజు గురువారం పర్యటించారు. వంకాయలపాడు సచివాలయాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, పారిశుధ్య పనుల నిర్వహణ, మంచినీటి సరఫరా, పన్నుల వసూలు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలు అర్హులందరికీ సకాలంలో అందించే బాధ్యత పంచాయతీలు, సచివాలయ సిబ్బంది చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా లేదా మెడికల్ సిబ్బంది అందించే సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన షుగరు, బిపి టెస్ట్ చేయించుకున్నారు. అందించే సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాడు పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏఎన్ఎం మాధవి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ అలెగ్జాండర్, వెల్ఫేర్ అసిస్టెంట్ భవాని, శ్రీదేవి, మహిళా పోలీస్ శాంతి తదితర సిబ్బంది ఉన్నారు.



వంకాయలపాడు సచివాలయంలో సూచనలు ఇస్తున్న డిపిఆర్ఓ మోహనరాజు

పర్చూరులో..

పర్చూరు మండలంలో సచివాలయాలను డిపిఆర్ఓ మోహన్‌రాజు సందర్శించారు. సచివాలయ సిబ్బంది పని తీరు, ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు.

గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి: హౌసింగ్ పీడీ

ప్రజాశక్తి-పంగులూరు

మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో జగనన్న లేఔట్‌లో గాని సొంత స్థలాల్లో గాని నిర్మించుకునే ఇళ్లను తరగతిన పూర్తి చేయాలని, నూటికి నూరు శాతం ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని,హౌసింగ్ పీడీ పంగులూరు మండల స్పెషల్ ఆఫీసర్ కేఎంజెజెవి ప్రసాద్ కోరారు. గురువారం మండల కేంద్రమైన పంగులూరులో జగనన్న లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఇల్లు నిర్మాణాలు చేపట్టలేని వారిని గుర్తించి వారికి ఐకెపి ద్వారా 35 వేల రూపాయలు రుణ సౌకర్యం కల్పించాలని, తద్వారా వారు కూడా ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా అధికారులు సహకరించాలని కోరారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేని వారు, కాంట్రాక్టర్ ద్వారా ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. గ్రామాల్లోని లబ్ధిదారులను పిలిచి అధికారులు వారితో మాట్లాడాలని, ఇళ్లను వేగవంతంగా నిర్మించుకునేందుకు అవగాహన కలిగించాలని కోరారు. అనంతరం పంగులూరు-1 సచివాలయాన్ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం రైతు భరోసా కేంద్రానికి వెళ్లి రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కిషోర్, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పంగులూరులో సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ ప్రసాద్

వ్యవసాయ సాంకేతిక విద్యతో యువతకు మెరుగైన ఉపాధి

ప్రజాశక్తి-బాపట్ల: వ్యవసాయ ఇంజనీరింగ్ విద్య ద్వారా యువతకు మెరుగైన ఉపాధ్యాయ అవకాశాలు లభిస్తాయని బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి హరిబాబు అన్నారు. గురువారం పట్టణంలో విజిఆర్‌ఎం కళాశాలలో ఎంపీసీ విద్యార్థులకు వ్యవసాయ విద్యపై హరిబాబు అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ విద్య అనంతరం వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయన్నారు. దీంతో విదేశీ విద్యకు చక్కని మార్గంతోపాటు, ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల మడకశిరలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఇంజనీర్ లావణ్య, లక్ష్మణరావు పాల్గొన్నారు.

అమ్మ ఐ హాస్పిటల్‌ను సందర్శించిన మంత్రి

ఘన స్వాగతం పలికిన డాక్టర్ అమృతపాణి ● వైద్య సేవల పట్ల మంత్రి విశ్వరూప్ హర్షం

ప్రజాశక్తి-చీరాల

వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి చీరాలలో నూతనంగా కంటి విభాగంలో అత్యాధునిక పరికరాలతో ప్రారంభించిన అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం సందర్శించారు. చీరాలలో ఓ వివాహ వేడుకలకు హాజరైన అనంతరం డాక్టర్ అమృతపాణిని కలిశారు. హాస్పిటల్ సందర్శించేందుకు వచ్చిన మంత్రి విశ్వరూప్ కు డాక్టర్ అమృతపాణి మరియు హాస్పిటల్ ఎండి భరత్‌లు పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. హాస్పటల్లో వైద్య పరికరాలను పరిశీలించి కొద్దిసేపు సేద తీరారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ కంటి వైద్య రంగంలో సీనియర్ వైద్యులు గా పేరుగాంచిన డాక్టర్ అమృతపాణి ఓవైపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోవైపు ఎంతోమంది పేదలకు వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందిస్తున్నారు. గుంటూరు, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని రకాల కంటి విభాగ వైద్యాన్ని ఆధునిక పరికరాలతో అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పటల్‌ను చీరాలలో పున్హ ప్రారంభించడం హర్షణయమని అన్నారు. చీరాల ప్రాంతవాసులు అందరూ అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం కొద్దిసేపు డాక్టర్ అమృతపాణితో ఆయన గత రోజుల అనుభవాలను పంచుకుంటూ సేద తీరారు. డాక్టర్ అమృతపాణి, పలువురు వైసిపి నాయకులు ఆయనను శాలువాతో, పూల బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఉల్లిపాయల సుబ్బయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు ఎలీషా, షేక్ మొహిద్దీన్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



వైద్య పరికరాల గూర్చి మంత్రికి వివరిస్తున్న డాక్టర్ అమృతపాణి




ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్

బడుగుల నేస్తం 'ఏనుగుల పుల్లయ్య'

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ప్రాంతంలో ఎవరికి ఆపద వచ్చినా... ఎలాంటి సమస్య వచ్చినా నేనున్నానని అండగా నిలబడే వ్యక్తి కీర్తి శేషులు ఏనుగుల పుల్లయ్య అని సిపిఎం సీనియర్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి కొనియాడారు. బడుగుల నేస్తంగా పుల్లయ్య పేరు ఈ ప్రాంతంలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, కీర్తిశేషులు ఏనుగుల పుల్లయ్య 14వ వర్ధంతి స్థానిక కోర్టు కూడలిలో



పుల్లయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పుల్లయ్య విగ్రహం వద్ద గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకుడు డికెఎం. రఫి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పుల్లయ్య కార్మిక, కర్షక, పేద బడుగు వర్గాల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఎందరో పేదలకు నీడ కల్పించిన ఘనత పుల్లయ్యకు దక్కుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పోరాటంలోనూ పుల్లయ్య పాత్ర ఉందన్నారు. తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉద్యమంలో పనిచేశారని గుర్తు చేశారు. పుల్లయ్య ఆశయాల కోసం పనిచేయాలన్నారు. మార్కాపురం హెడ్ పోస్టాఫీస్ పోస్ట్ మాస్టర్ డి.కాశింసాహెబ్ మాట్లాడుతూ పుల్లయ్య పోస్టల్ శాఖలో ఉద్యోగిగా ఉంటూ... ఉద్యోగుల సమస్యలపై పోరాడారని అన్నారు. పుల్లయ్య స్ఫూర్తితోనే యూనియన్‌లో పోరాటాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి డి. సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య మాట్లాడారు. తొలుత పుల్లయ్య విగ్రహానికి పూలమాలలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జివ్వాజి రాజు, పి.రూబెన్, షేక్ నన్నేషా, జి.విక్టర్, జి.చెన్నకేశవులు, కె.సుబ్బరాయుడు, తటవర్తి గురునాథం, తిరుపతయ్య, షేక్ నబీరసూల్, పుల్లయ్య కుటుంబీకులు ఏనుగుల సురేష్‌కుమార్, ఏనుగుల రవికుమార్, పోస్టల్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్ : ప్రజలు ఆస్తిపన్ను, నీటి పన్నులను సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక మూడో డివిజన్ పరిధిలోని పొనుగుపాటి కాలనీ సచివాలయం పరిధిలో గురువారం కమిషనర్ పర్యటి చారు. ఇంటిపన్నులు వసూళ్ల గురించి సచివాలయ సిబ్బందితో చర్చించారు. పన్నులు బకాయి ఉన్న ప్రజలతో నేరుగా మాట్లాడారు. సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. అనంతరం నెల్లూరు బస్టాండ్‌లో ఆస్తిపన్ను పెండింగ్‌లో ఉన్న పలు లాడ్జీల యజవ ానులతో కమిషనర్ మాట్లాడారు. కమిషనర్ వెంట మూడో డివిజన్ కార్పొరేటర్ గండు ధనలక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రాధ, అమ్మిరెడ్డి ఉన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన....

పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ వెంకటేశ్వరరావు విరాట్‌నగర్, శ్రీరాం కాలనీ, పొనుగుపాటి కాలనీ, కరుణా కాలనీలో గురువారం పర్యటిం చారు. పారిశుధ్యం మెరుగుదలకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నేడు మంత్రి సురేష్ దోర్నాల రాక

పెద్ద దోర్నాల : రాష్ట్ర పురపాలక పట్టనాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం దోర్నాలలో పర్యటించనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి తెలిపారు. ఎపి టూరిజం కార్యాలయంలో ఉదయం 11 గంటలకు గహసారధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం మండలంలోని చిన్న గుడిపాడు సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఎస్‌సి కార్పొరేషన్ ఇడిగా అర్జున్ నాయక్

దర్శి : ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా దర్శి సబ్‌డివిజన్ వ్యవసాయ సంచాల సహాయకులు అర్జున్‌నాయక్ ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం వీడ్కోలు సభ నిర్వహించారు. సభకు ఎడిఎ పి. నిర్మలాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతున్న అర్జున్‌నాయక్

అర్జున్‌నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ ప్రకాశంలో అనేక రకాల ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్జున్‌నాయక్ నీతినిజాయతీతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని కొనియాడారు. అనంతరం అర్జున్‌నాయక్ దంప తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటరు దుర్గాప్రసాద్, దర్శి ఎఒ బాలక్రిష్ణనాయక్, ఎఒలు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులను ..

ఇబ్బంది పెట్టడం మంచిది కాదు

ప్రజాశక్తి-మార్కాపురం

విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పెన్షన్ రావడం లేదని, విశ్రాంత ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి మంచిది కాదని ఎపి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు విశ్వరూపాచారి తెలిపారు. స్థానిక విశ్రాంత



మాట్లాడుతున్న విశ్వరూపాచారి

ఉద్యోగుల భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విశ్వరూపాచారి మాట్లాడుతూ డిఆర్ బకాయిలు ఇవ్వాలన్నారు. నెలనెలా వచ్చే పెన్షన్‌పై ఎంతో మంది ఆధారపడ్డారన్నారు. ప్రభుత్వ పరంగా పెన్షనర్లకు ప్రయోజనం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం మార్కాపురం యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ ఇమ్మడిశెట్టి బాలసుబ్బారావు, పి.జయరావు, డాక్టర్ బివి.సుబ్బారావు, జి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆళ్ల రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి


ప్రజాశక్తి-పెద్దారవీడు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పురపాలకశాఖ మరియు పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని పెద్దారవీడు-2 గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకూ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్‌పిటిసి ఏరువ చలమారెడ్డి, సర్పంచి దుగ్గెం చెన్నమ్మ, ఎంపిటిసి గొట్టం రాజనారాయణమ్మ, నాయకులు అల్లు వెంకటేశ్వరరెడ్డి, కాసు వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గడప గడపకూలో మంత్రి సురేష్

చీమకుర్తి : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండల పరిధిలోని దేవరపాలెంలో ఎమ్మెల్యే సుధాకర బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దేవరపాలెం గ్రామాభివృద్ధికి తమ కుటుంబం సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.దేవరపాలెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తమ సొంత నిధులతో నిర్మించినట్లు తెలిపారు.ప్రస్తుతం అదనపు తరగతుల నిర్మాణానికి రూ.15లక్షల విలువైన ఎకరా స్థలాన్ని అందజేసినట్లు తెలిపారు. అనంతరం రూ.60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న దేవరపాలెం-ఒబచెత్తపాలెం రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నాడు-నేడు పథకంలో భాగంగా రూ.1.32 కోట్లతో నిర్మిస్తున్న 12 అదనపు తరగదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవరపాలెం పంచాయతీ పరిధిలో రూ.1.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, వైసిపి మండల నాయకుడు శేఖరరెడ్డి, ఎంపిటిసి చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పులి వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బూచేపల్లి నాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు.



శంకుస్థాపనలో బూచేపల్లి వెంకాయమ్మ

కేంద్ర బడ్జెట్‌లో రైతులు..

వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం


ప్రజాశక్తి-కొండపి

కేంద్రబడ్జెట్‌లో రైతులకు, వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి.మస్తాన్ తెలిపారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా బ్లాక్‌డే నిర్వహించారు. నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెజి. మస్తాన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయినట్లు తెలిపారు. ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రైతులకు, వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసినట్లు ఆరోపించారు. 2023-24 బడ్జెట్‌లో ధాన్యం సేకరణకు రెండు లక్షల పద్నాలుగు వేల కోట్ల నుంచి రూ. 1.37 వేల కోట్లకు తగ్గించినట్లు తెలిపారు. దేశంలో 80 కోట్ల మందికి ఆహార సబ్సిడీ సేకరణకు గత బడ్జెట్‌లో రూ. 2,87,194 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ. 1,97,350 కోట్లు కేటాయించి రూ. 95 వేల కోట్లు ఆహార సబ్సిడీకి తగ్గించినట్లు తెలిపారు. వ్యవసాయానికి లక్ష 51 వేల నుంచి రూ.1.44 వేల కోట్లకు తగ్గించినట్లు తెలిపారు. ఉపాధి పథకానికి కూడా రూ. 30 వేల కోట్లు తగ్గించినట్లు తెలిపారు. గ్రామాల్లో పనులు లేక పెద్ద ఎత్తున వలసలు పోతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఉపాధి పథకానికి నిధులు తగ్గించడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కొండపిలో నిరసన తెలుపుతున్న కార్మికులు, నాయకులు

వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బ్రహ్మయ్య, గోపి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌ను సవరించి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బట్టుపల్లి, బుడ్డారెడ్డిపల్లి గ్రామాలలో ఉపాధి కూలీలతో కలిసి పని ప్రదేశంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.87 వేల కోట్లు కేటాయించగా ఇప్పుడు రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. అందులో గత బకాయి రూ.18, 221 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రెండు పూటలా పని పద్ధతిని రద్దు చేయాలని రోజు వారీ కూలీ కనీసం రూ.600 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం మేట్లు రాజ్యలక్ష్మి, భవనం శ్రీనివాసులు, కొండ్రెడ్డి శ్రీనివాసులు, నాగార్జున, గోపవరపు కొండమ్మ, నారపరెడ్డి మాలకొండయ్య, డబ్బుకొట్టు చిన్న వెంకటేశ్వర్లు, చిన్నయోగయ్య, చరంచరా పెద్దబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పిసిపల్లిలో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

మోడల్ పేపర్లు అందజేత

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని అంబవరం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 2014-15 విద్యాసంవత్సరంలో పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సహకారంతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్రచురించిన మోడల్ పేపర్లు, పరీక్ష అట్టలు, పెన్నులు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి, కనిగిరి టీచర్స్ అకాడమీ డైరెక్టర్ రవీంద్ర, ఉపాధ్యాయులు జంగా మధుసూదన్, వెంకటసుబ్బయ్య, జె.వెంకటరావు, మాజీ సర్పంచి రమణయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందుకున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

జగనన్న భూహక్కు, భూరక్ష సర్వేను విజయవంతంగా పూర్తి చేసినందుకు మండల పరిధిలోని గురవారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి కె. ధనలక్ష్మి జిల్లా పంచాయతీ అధికారి జివి.నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఒంగోలులోని డిపిఒ కార్యాలయంలో గురువారం ప్రశంసా పత్రాన్ని ఆమె అందుకున్నారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకోవాల్సి ఉండగా అనారోగ్య కారణాల రీత్యా ఆమె ఆరోజు అందుకోలేక పోయారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి రామకృష్ణ పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

మండల పరిధిలోని ఎం.వేములపాడు సచివాలయ పరిధిలోని మట్టిపాడు గొర్లమిట్ట గ్రామాల పరిధిలో రూ. 64 లక్షలతో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు పైపులైన్ల నిర్మాణానికి ఎంపిపి విజయ, జడ్పిటిసి దుంపా రమణమ్మ, వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ రవిబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వాలి బాబు, సర్పంచి విజయలక్ష్మి, ఉప సర్పంచి కె. రమణయ్య, వైసిపి నాయకుడు మండవ వెంకటనారాయణ, విఆర్ఒ ముంతాజ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే

దర్శి : వైసిపి దర్శి నియోజకవర్గ పరిశీలకుడు జె. శేషారెడ్డి మనుమరాలు పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ వేడుకల్లో దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి శ్రీధర్, తాళ్ళూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ముండ్లమూరు ఎంపిపి సుంకర సునీతబ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి రత్నంరాజు, దర్శి కౌన్సిలర్ విసి. రెడ్డి, నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రాంబాబు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైసిపికి నూకలు చెల్లాయి : గూడూరి

యర్రగొండపాలెం : వైసిపి పభుత్వానికి నూకలు చెల్లాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. యర్రగొండపాలెంలోని డేవిడ్ మేరీ పాఠశాల, చెంచుపాముల కాలనీ ప్రాంతాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికీ తిరిగి మూడున్నరేళ్ల వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రజలపై ఆర్థిక భారం మోపటం తప్ప, ఒక్క సంక్షేమం కూడా అందించలేదన్నారు, నిత్యావసర ధరలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, బస్సు చార్జీలను పెంచి పేదలపై భారం మోపారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ మస్తాన్ వలి, మంత్రునాయక్, పయ్యావుల ప్రసాద్, యూసుఫ్, కాకర్ల కోటయ్య, సర్పంచి సత్యనారాయణ గౌడ్, కామేపల్లి వెంకటేశ్వర్లు, కొత్తమాసు సుబ్రమణ్యం, పెరుమాళ్ళ మల్లికార్జున, ఆడుసుమల్లి రామచంద్రరావు, రామకృష్ణ, చిట్యాల వెంగళరెడ్డి, మహిళా నాయకురాలు రవణమ్మ, గురిజేపల్లి జిలాని, చిన్న వలి, కొత్త బాస్కర్, తోట మహేష్ నాయుడు, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై దృష్టి పెట్టండి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి, ఇతర ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారంవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో భాగంగా ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో జిల్లాలోని సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లపై ఆయన పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ దినేష్ కుమార్

పరిశీలించి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో వినియోగించే సామగ్రి ఇండెంట్ తీసుకుని వాటిని కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల విధులలో కేటాయించడానికి అవసరమైన సిబ్బంది వివరాలను సేకరించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్స్‌లను సంసిద్ధం చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిశీలించాలన్నారు. సుమోటో డూప్లికేట్ దరఖాస్తులు, అనర్హులని తొలగించే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ రావటంతో తహశీల్దార్లు, ఎస్‌హెచ్ఒ, కానిస్టేబుల్, వీడియో గ్రాఫర్ ఎంసిసి బందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు వచ్చిన దరఖాస్తులను కూడా త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం 77 శాతంగా ఉన్న ఓటరు కార్డు- ఆధార్ కార్డు అనుసంధానంలో మరింత పురోగతి రావాలన్నారు. ఈ దిశగా బిఎల్ఒలు దృష్టి సారించేలా పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్‌డిఒ సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళా వందనం, గ్లోరియా, శ్రీదేవి, జడ్పి సిఇఒ జాలిరెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి వెంకటేశ్వర్లుకు నివాళి

ప్రజాశక్తి -శింగరాయకొండ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే స్వామి , టిడిపి నాయకులు

టిడిపి సీనియర్ నాయకుడు చీమకుర్తి వెంకటేశ్వర్లకు ఘన నివాళులర్పించారు. మాలగుంటపాడు లోని ఆయన నివాసం వద్ద వెంకటేశ్వర్లు దశదిన కర్మ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని చీమకుర్తి వెంక టేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపిలో ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిన చీమకుర్తి వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో గొర్రెపాటి రామయ్య చౌదరి, మండలపు గాంధీ చౌదరి, కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు, ఉమ్మడిశెట్టి రామారావు, షేక్ అబ్దుల్ సుబాహన్, పులి ప్రసాదు, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ సనావుల్లా , మించల బ్రహ్మయ్య ,గాలి హరిబాబు, కల్లగుంట నరసింహ, మోటుపల్లి వెంకటేశ్వర్లు ,శీలం చంటి , షేక్ యస్‌ధాని, పులి మాలకొండయ్య, సిపిఎం, సిపిఐ, జనసేన, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.

కస్తూరిబా పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-దొనకొండ



మధ్యాహ్న భోజనాన్ని రుచిచూస్తున్న తహశీల్దారు, ఎంపిపి

దొనకొండలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఎంపిపి ఉషామురళి, తహశీల్దారు కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ ఎన్ .సాంబశివరావు గురువారం తనిఖీ చేశారు. తొలుత విద్యాలయంలోని వంట గదిని, వాటర్ ప్లాంట్, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఎస్ఒ అరుణకుమారితో మాట్లాడి ఈ మధ్యకాలంలో చోటు చేసుకున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తాము విద్యాలయాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వంట గది పక్కన పరిశుభ్రం చేయించాలని ఇఒఆర్‌డిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సిబ్బందికి, కుకింగ్ నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు చేశారు. వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురైన విషయాన్ని తమ దృష్టికి తేలేదని తెలిపారు. వెంటనే బాగు చేయిస్తామన్నారు. డాక్టర్ ఎం. సునీత బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ తన్నీరు హరినారాయణ, ఇఒఆర్‌డి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజీగా మౌలానా హిదయతుల్లా

యర్రగొండపాలెం : పుల్లల చెరువు మండల ప్రభుత్వ ఖాజీగా యర్రగొండపాలెం జామియా మసీదు మౌలానా హిదయతుల్లాను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంత్రి సురేష్ చేతుల మీదుగా మౌలానా హిదయతుల్లా గురువారం నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబిర్ బాషా , మౌలానా అష్రాఫ్ అలీ , మౌలానా జుబేర్ ,మౌలానా మొహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు

గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- మద్దిపాడు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మానస

గర్భిణులు మానసికంగా దృఢత్వం కలిగి ఉండాలని మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.మానస తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిమోగ్లోబిన్ శాతం, బిపి, రక్త నమూనా గ్రూపు, శిశు కదలికలు తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భిణులతో ముఖాముఖి నిర్వహించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ లలితమ్మ, పిహెచ్ఎన్ఎం, ఎంపిహెచ్ఇఒ వెంకారెడ్డి, రంజిత కుమారి, ఎంఎల్ హెచ్ఇఒ నాగేశ్వర రావు, బాల కోటయ్య, పద్మావతి, పద్మ, విలేజ్ క్లినిక్స్ సిహెచ్ఒ కీర్తి లక్ష్మి, రోషిణి , రమ్య, లిడియా, పూజిత, రాణి, అంబిక, సంగీత, మాధురి, జెస్సీ, వరలక్ష్మి, ఎఎన్ఎం రాణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు



క్యూరింగ్ పొగాకును పరిశీలిస్తున్న అధికారులు

రసాయనక పురుగుమందులకు బదులు జీవ సంబంధిత పురుగు మందులను వినియోగించడం ద్వారా నాణ్యమైన పొగాకు ఉత్పత్తి అవుతుందని బోర్డు అధికారులు రైతులకు సూచించారు. మండల పరిధిలోని శివపురం గ్రామంలో పొగాకు రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డు అధికారులు మాట్లాడుతూ ఉత్తమ యాజమాన్య పద్ధతులలో భాగంగా నాణ్యమైన నారు ఎంపిక చేసుకోవాలన్నారు. మంచి స్వభావం కలిగిన నేలలను సాగుకు ఎంచుకోవాలన్నారు. పొగాకు పొలం చుట్టూ సజ్జ, జొన్న, బంతి, మొక్కజొన్న, ఆముదం పంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు, సిటిఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త ఎం. అనురాధ, ఐటిసి శాస్త్రవేత్త వెంకటేశ్వర రావు, సీనియర్ గ్రేడింగ్ అధికారులు సునీల్ కుమార్, తులసి, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్రావు, సిబ్బంది కృష్ణ, మౌనికా బాయి, పద్మిని, వివిధ కంపెనీల ప్రతినిధులు వెంకట్రావు, రామాంజనేయులు, శ్రీనివాస రావు, కిషోర్, తూర్పు నాయుడుపాలెం, మల్లవరప్పాడు, కారుమంచి గ్రామాల పొగాకు రైతులు పాల్గొన్నారు. కొండపి : పొగాకును సరియైన సమయంలో ఆకు రెలుపు చేయాలని, పచ్చాకును గ్రేడింగ్ చేసుకొని కర్రలకు అల్లుకొని బ్యారన్‌లోకి ఎక్కించుకోవాలని ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం అధికారులు తెలిపారు. ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయ అధికారులు, రైతు మిత్ర బృందం కొండపి పొగాకు బోర్డు పరిధిలోని పెరిదేపి, గోగినేనివారిపాలెం, మిట్టపాలెం, ముప్పవరం, చోడవరం, వెన్నూరు గ్రామాలలోని పొగాకు తోటలను, పొగాకు క్యూరింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు, సీనియర్ గ్రేడింగ్ అధికారి టి.సాయికుమార్, ఒంగోలు పొగాకు బోర్డు అధికారి జె.తులసి, ఐటిసి శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఐటిసి కంపెనీ ప్రతినిధి వెంకటరావు, జిపిఐ కంపెనీ ప్రతినిధి వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు జాతీయ మెగా లోక్ అదాలత్

కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: బాపట్ల ఎస్పి వకుల్ జిందాల్



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. ఫిబ్రవరి 11వ తేదీ జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ గురించి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో ఫిబ్రవరి 11 శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో కోర్టు వారు ఇచ్చిన నివేదిక, మరియు జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్‌లలో నమోదైన కేసుల ప్రకారం రాజీ పడటానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసి ఇరుపక్షాల వారిలో మెగా లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి వారి సమ్మతితో కేసులు పరిష్కరించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ అధికారులను ఎస్పి ఆదేశించారు. నోటీసులు అందిన కక్షిదారులు వారి కేసులను మెగా లోక్‌అదాలత్‌లో రాజీ ద్వారా పరిష్కరించుకొనేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రస్తుతం జరగనున్న మెగా లోక్‌అదాలత్ కార్యక్రమంలో అనేక కేసులు రాజీపడే అవకాశం వున్నదని పేర్కొన్నారు. కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ తగ్గుతుందని, డబ్బు ఆదా అవుతుందని, సత్వర పరిష్కారం లభిస్తుందని, ఇరు పక్షాల మధ్య స్నేహ పూరిత సంబంధాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన మెగా లోక్ అదాలత్ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. చిన్న చిన్న కారణాలు, తగదాలతో కేసులు నమోదు అయి ఉంటే లోక్ అదాలత్‌లో పరిష్కారం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

తల్లీ బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-రేపల్లె

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అను మై బేబీ హాస్పిటల్ విజయవాడ వారి ఆధ్వర్యంలో తల్లీ బిడ్డల ఆరోగ్య శిబిరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు రేపల్లె అను మై బేబీ హాస్పిటల్‌కు చెందిన స్త్రీల వైద్య నిపుణులు మణి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో అను హాస్పిటల్స్‌కు చెందిన స్త్రీల గర్భకోశవ్యాధుల ప్రత్యేక నిపుణులు డాక్టర్ మణి, పిల్లల వ్యాధుల నిపుణులు లక్ష్మీ ప్రసన్న ఈ శిబిరంలో పాల్గొని తల్లీ బిడ్డలకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ ఆవశ్యకతను బట్టి గర్భిణులకు, అవసరమైన వారికి రాయితీ ధరలపై స్కానింగ్‌ను స్థానిక స్వాన్ హెల్త్ కేర్ సెంటర్ వారు నిర్వహిస్తారని తెలియజేశారు. అనంతరం శిబిరంలో ప్రత్యేకంగా స్థానిక సాయి సేవా సమితి వారు తల్లీ బిడ్డలకు పండ్లు, బిస్కెట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్టిక్ బ్రాంచ్ సభ్యులు అడుసుమల్లి ప్రభాకర్ రావు, సయ్యద్ కరిముల్లా, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉష, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ మణి, ఇతర వైద్యులు పాల్గొన్నారు.



ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలి: ఏవో

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకుని ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్ సూచించారు. గురువారం మండల పరిధిలోని కుంచాలవారి పాలెం, రాంబట్లపాలెం, కావూరు గ్రామ పంచాయతీల పరిధిలో ఈ పంట నమోదు మరియు ఈకేవైసీ నమోదును ఏవో పరిశీలించారు. ప్రభుత్వ పథకాలను పొందేందుకు రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకొని ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని కోరారు. పంట నమోదు చేయించుకోని రైతులకు నష్టపరిహారాలు మరియు ప్రభుత్వ పథకాలు అందవని, రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు ప్రియాంక, మాధవి, సిబ్బంది పాల్గొన్నారు. పంట నమోదు, ఈకేవైసీ కొరకు రైతులందరూ ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలని కోరారు.

నెలాఖరుకు ఇంటి పన్ను వసూలు చేయాలి: డిఎల్‌పిఒ

ప్రజాశక్తి-పంగులూరు

ఫిబ్రవరి నెలాఖరుకు అన్ని గ్రామ పంచాయతీల్లో ఇళ్ల పన్ను వసూళ్లను పూర్తి చేయాలని చీరాల డిఎల్‌పిఓ కందిమల్ల శ్రీనివాసరావు కోరారు. గురువారం సాయంత్రం పంగులూరు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో జరిగిన పంగులూరు, కొరిసపాడు, ఇంకొల్లు, మండలాల పరిధిలోని గ్రామపంచా యతీ సెక్రటరీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంకొల్లు మండలంలో 3.29 కోట్ల రూపాయలు ఇంటి పన్ను వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటికీ 1.58 కోట్ల రూపాయలు మాత్రమే వసూలు చేశారని తెలిపారు. పంగులూరు మండలంలో 1.28 కోట్ల రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, 60 లక్షల రూపాయలు మాత్రమే వస్తువులయ్యా యని, కొరిసపాడు మండలంలో2.14 కోట్ల రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, 1.25 కోట్ల రూపాయలు మాత్రమే వసూలు అయ్యాయని శ్రీనివాసరావు తెలిపారు. మిగిలిన పన్ను వసూళ్ల ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఆగిపోయిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వెంటనే పూర్తి చేసి, వాటిని పనిలోకి తీసుకోవాలని, వాటి ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు ఈఓఆర్డి ఏ. శ్రీనివాసరావు, కొరిశపాడు మండల ఇన్‌ఛార్జి ఈఓఆర్‌డి కోటేశ్వరి, పంగులూరు మండల ఇన్‌ఛార్జి ఇన్‌చార్జి ఇఒఆర్‌డి బి రాంబాబు, ఎన్‌ఆర్‌జిఎస్‌కు చెందిన మురళీకృష్ణ, గ్రామ పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ శ్రీనివాసరావు



నివాళి అర్పిస్తున్న మోపిదేవి వెంకటరమణారావు

సీనియర్ రాజకీయ నేత దొరస్వామి మృతి

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె రాజకీయ భీష్ముడు, డెల్టాప్రాంత రాజకీయ ధీరుడు, కొన్ని వందల కుటుంబాలకు ఆప్తులు అయిన గరికపాటి వెంకట నారాయణ దొరస్వామి (తుమ్మల దొరస్వామి)(90) మృతిచెందారు. ఆయన రేపల్లె మండల పరిషత్‌కు జెడ్‌పిటిసి సభ్యుడుగా, రేపల్లె మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల్లో అనేక పదవులు చేపట్టి, పదవులకు వన్నె తెచ్చారు. రేపల్లె బార్ అసోసియేషన్‌లో గత 35 సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేసి అన్ని కేసులను వాదించి సీనియర్ న్యాయవాదిగా పేరు పొందారు. ఈయన మృతిపట్ల రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యే దేవినేని, మల్లికార్జునరావు, ఎం వెంకటసుబ్బయ్య, రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన మృతికి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వెట్టి చాకిరీని నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

వెట్టి చాకిరీని నిర్మూలిద్దాం, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని పరిరక్షిద్దాం అని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డిడి శివప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం జాతీయ వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాపట్ల లేబర్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో గతి లేక తీసుకునే అప్పులకు సుదీర్ఘమైన సమయం వరకు పనిచేసి తీరాల్సిందే అని నిర్బంధించడం, కనీస వేతనం కంటే మరింత తక్కువ మొత్తంలో వేతనం ఇవ్వడం వంటివి వెట్టిచాకిరీ పరిధిలోకి వస్తాయని అన్నారు. ఆచార వ్యవహారాలు నిర్వహించడానికి సైతం కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లడానికి అనుమతించక పోవడం, శారీరక హింసకు గురవుతున్న పరిస్థితులు, సహాయం చేయడానికి ఎవరూ లేని పరిస్థితి ఏర్పడితే సంబంధిత అధికారుల వద్దకు ఆశ్రయించాలని కోరారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్, రెవెన్యూ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, అధికారులను సంప్రదించాలన్నారు. ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జగనన్న కాలనీలో భవన నిర్మాణ కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ సాయి జ్యోతి, డిసిఆర్‌బి ఎస్ఐ మూర్తి పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతున్న అధికారులు

నేడు తిరునాళ్లపై అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-రేపల్లె

మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని అరవపల్లిలో వేంచేసియున్న బాలకోటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే తిరునాళ్ల ఏర్పాట్లకై ఈ నెల 10వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడునని ఆలయ ఈవో పి రాజేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దారు మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.



గర్భిణులను పరీక్షిస్తున్న వైద్యులు నూకతోటి జయచంద్రరావు

గర్భిణులు వైద్యుల సలహాలు పాటించాలి

ప్రజాశక్తి-అద్దంకి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు సలహాలు పాటించాలని మోదేపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి నూకతోటి జయచంద్రరావు అన్నారు. గురువారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో భాగంగా మోదేపల్లి ప్రాథమిక వైద్యశాలలో 79 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 9 మందిని స్కానింగ్ నిమిత్తం సిఫార్సు చేశారు. గర్భిణులకు బిపి, షుగర్, హెచ్‌ఐవి పరీక్షలు జరిపారు. ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని వైద్యులు గర్భిణులకు సూచించారు. గర్భిణులకు పార్వతి, ఆరోగ్య కార్యకర్తలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు ఆరోగ్య కార్యకర్తలు ఏసమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

సిఐకి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి సిఐగా ఇటీవల కాలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం రోశయ్యను గురువారం మర్యాద పూర్వకంగా ప్రాజెక్టు డైరెక్టర్ బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి, హెల్ప్ టిఐ మేదరమెట్ల బాధ్యులు బివి సాగర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులకు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. బాల్య వివాహాలు, బాలలు, మహిళల అక్రమ రవాణా నిర్మూలనకు చేస్తున్న కార్యక్రమాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సిఐ రోశయ్య మాట్లాడుతూ ఇలాంటి మంచి సేవ కార్యక్రమాలకు పోలీసు శాఖ తరపున మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సమందర్ వలి పాల్గొన్నారు.



అద్దంకి సీఐ ఎం రోశయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న సాగర్

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

ప్రజాశక్తి-అమృతలూరు

పీఎం కిసాన్‌కు సంబంధించి రైతులు తమ సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకోవాలని అమృతలూరు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి వి లోకేశ్వరి కోరారు. రెండు లేదా మూడుసార్లు నగదు జమ అయ్యి ఆ తర్వాత నుంచి ఎవరికైతే నగదు జమ కావడం లేదో ఆ రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని, లేదంటే ఈనెల 24 లేదా 25వ తేదీల్లో ప్రభుత్వం రైతులు ఖాతాల్లో జమ చేయనున్న పిఎం కిసాన్ డబ్బులు పడవని తెలిపారు. మండల పరిధిలో ఏయే రైతులకు పీకేవైసీ చేయించాలో ఆ వివరాలు వారి సమీపంలోని ఆర్‌బికేలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఒకసారి సరిచూసుకోవాలని ఆమె కోరారు. అలాగే పీఎం కిసాన్‌కి కొత్తగా రిజిస్టర్ అయిన రైతులు వారి ఆధార్, పొలం పాస్ బుక్కు, అడంగల్ కాపీలు రైతు భరోసా కేంద్రాల్లో ఇవ్వాలన్నారు. కొత్తగా రబీ పంట వేసిన రైతులు కూడా పంట వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-చిన్నగంజాం

మండల యుటిఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది. అధ్యక్షులుగా కె నరసారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె నాయబ్ రసూల్, గౌరవ అధ్యక్షులుగా ఎన్ సూర్యనారాయణ, కోశాధికారిగా మెట్టు శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ ఎన్నికలకు బాపట్ల జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు ఎస్ పాపారావు, ఉపాధ్యక్షులు బి బిక్షాలుబాబు పరిశీలకులుగా వ్యవహరించారు.



పాటల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గజల్ శ్రీనివాస్

అభ్యుదయ కవి అంగలకుర్తి విద్యాసాగర్

గజల్ మాస్టర్ గజల్ శ్రీనివాస్

ప్రజాశక్తి-ఒంగోలు

తాడిత, పీడిత జనపక్షాన నిలిచి వారి అభివద్ధే లక్ష్యంగా రచనలు చేసిన అభ్యుదయ కవి అంగలకుర్తి విద్యాసాగర్ అని గజల్ మాస్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. రంగభూమి కళా కారుల సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన డాక్టర్ విద్యాసాగర్ సాహితీ సమాలోచనలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని. విద్యాసాగర్ రచించిన పాటల పుస్తకాన్ని ఆవిష్కరించారు. పాటైనా, కవిత్వమైనా అట్టడుగున ఉన్న మనిషిని కథా వస్తువుగా చేసుకొని ఆయన రచనలు సాగుతాయని అన్నారు. గజల్స్‌తో పాటు విద్యాసాగర్ రచించిన పాటలను గజల్ శ్రీనివాస్ పాడి వినిపించారు. సభకు ప్రముఖ నాటక రచయిత డాక్టర్ పాటిబండ్ల ఆనందరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కవి, రచయిత డాక్టర్ విద్యాసాగర్, ప్రముఖ కవులు కత్తి కళ్యాణ్, డాక్టర్ అంగలకుర్తి క్షామరీడు మాట్లాడారు. విద్యాసాగర్‌ను రంగ భూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆనందరావు, సంస్థ అధ్యక్షులు అంగలకుర్తి ప్రసాద్, కోశాధికారి దేనుకొండ సుబ్బయ్య సత్కరించారు.

గిరిజనులంటే చిన్నచూపెందుకు?

అధికారులపై ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు ఆగ్రహం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

గిరిజనులంటే ఎందుకంత చిన్నచూపని ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు అధికారులపై మండిపడ్డారు. త్రిపురాంతకం మండల పరిధిలోని త్రిపురాంతకం, సంఘం తాండా గ్రామాలలో కమిషన్ చైర్మన్, సభ్యులు పర్యటించారు. ముందుగా బాలా త్రిపురసుందరీ దేవి ఆలయంలో ఆయనకు ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, సిబ్బంది పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని సంఘం తాండా గ్రామంలో జరిగిన బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంధ్బంగా ముందుగా తాండా వాసులకు తమ సమస్యలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. కాలనీవాసులు మాట్లాడుతూ తమ తాతల కాలం నుండి భూములు సాగు చేస్తుంటే రెవెన్యూ శాఖ పట్టాలు మంజూరు చేయడం లేదని చెప్పారు. అనేక ఏళ్లుగా నీటి సమస్య, కరెంట్ సమస్యలు



మాట్లాడుతున్న రవిబాబు

తమను వెంటాడుతున్నాయని తెలిపారు. అనంతరం ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబు మాట్లాడుతూ గిరిజనులు అంటే అధికారులకు ఎందుకు అంత చిన్నచూపు అని నిలదీశారు. కమిషన్ వస్తే ఎంత మంది అధికారులు వచ్చారు? అని ఆరాతీశారు. కమిషన్ వద్దకు కనీసం డివిజన్ స్థాయి అధికారులు కూడా రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి సంబంధిత అధికారులకు సోకాజ్ నోటీస్ జారీచేయాలన్నారు. పట్టాలు ఎందుకు మంజూరు చేయలేదని అడగగా సమాధానం చెప్పకపోవడంతో వారిపై మండి పడ్డారు. ఈ సమావేశానికి సబ్ కలెక్టర్, తాసిల్దార్ కూడా రాకపోవడంతో.. ఎందుకు రాలేదని ప్రశ్నించగా సెలవులో వున్నారని అధికారులు సమాధానమిచ్చారు. దీంతో ఆగ్రహించిన కమిషన్ చైర్మన్ రవిబాబు ఎక్కడ సమాధానం చెప్పాలి వస్తుందో అని అధికారులు సెలవులు పెట్టుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాలు సాగులో వుంటే పట్టా మంజూరు చేయాలన్నారు. ఈ సారి తాము ఇక్కడకు వచ్చే సమయానికి ఎటువంటి ఫిర్యాదు రాకూడదని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమవత్ హనిమీబాయ్, జడ్పీటిసి మకం జాన్‌పాల్, జిల్లా బీసీ నాయకులు పిచ్చయ్య, డియల్‌డీఓ సాయికుమార్, డిప్యూటీ తహశీల్దార్ బ్రమారాంబ, ఎంపిడిఓ మరియదాసు, విద్యాశాఖ అధికారి మల్లికార్జున, ఈఓపియర్డి మురళీమోహన్ పాల్గొన్నారు.

ఉపాధి హామీకి నిధులు పెంచాలి

రైతుసంఘం, వ్యకాస ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి, ఆహార భద్రతకు బడ్జెట్లో నిధులు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీకి, ఆహార భద్రతకు కేంద్ర బడ్జెట్లో నిధుల కోతకు నిరసనగా రైతుసంఘం, వ్యవసాయకార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని గంగవరం సెంటర్లో గురువారం సాయంత్రం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి నిధులు బాగా తగ్గించారని పేర్కొన్నారు. ఆహార భద్రతకు 31 శాతం, ధాన్యం సేకరణకు 17 శాతం, ఉపాధి హామీ పథకానికి 30 శాతం నిధులను తగ్గించారన్నారు. రాష్ట్రానికి విభజన హామీకి సంబంధించిన నిధుల కేటాయింపు అసలు జరగలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఊసే లేదన్నారు. ఉపాధి హామీకి నిధులు తగ్గించడం వల్ల గ్రామాల్లో మళ్లీ వలసలు పెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, సంఘం నాయకులు దారా సుబ్బారావు, పూరిమిట్ల బ్రహ్మయ్య, రైతుసంఘం నాయకులు మలసాని వెంకటేశ్వర్లు, గోరంట్ల తిరుపతిస్వామి, బత్తుల సుబ్బారావు, నేతి వెంకయ్య, యు.సీతారామరాజు పాల్గొన్నారు.



మార్కాపురంలో నిరసన తెలుపుతున్న నాయకులు



సంతనూతలపాడులో నిరసన తెలుపుతున్న నేతలు

బడ్జెట్ పత్రాల ప్రతులు దహనం

మార్కాపురం రూరల్: వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారాలు చూపని కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలైన ఉభయ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక కోర్టు కూడళి వద్ద నిరసన తెలియజేస్తూ బడ్జెట్ పత్రాల ప్రతులను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించారన్నారు. కార్యక్రమంలో డి.సోమయ్య, గుమ్మాబాలనాగయ్య, డికెఎం రఫీ, బొగ్గు రామిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మాకాం బాబు, షేక్ నబీ రసూల్, కొమ్ము డేవిడ్, ఆర్. తిరుపతయ్య, జి. విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్రం కోసం పోరాడిన

మొట్టమొదటి యోధులు ఆదివాసీలు

- గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సమయంలో బ్రిటిష్ వారికి ఎదురు తిరిగి అడవులను కాపాడుకుంటూ మొట్టమొదటిగా పోరాడిన వారిలో ఆదివాసులు ఉన్నారని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు అన్నారు. గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో మూడు మండలాల గిరిజనులతో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు, రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ కుంభా రవిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల కాలంలో వేల ఎకరాలకు పట్టాలు పంపిణీ చేసి గిరిజనులకు అన్ని విధాలా పథకాలు అందించి.. ఆదుకున్నారని తెలిపారు. మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ చేసి ముఖ్యమంత్రి జగన్ గిరిజనులకు అన్ని విధాలా పథకాలు అందిస్తూ అండగా ఉన్నారన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న మంత్రి సురేష్

అనంతరం పలు సమస్యలపై గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు వడితె శంకర్ నాయక్, జంపర రంగ లిల్లి, కొర్రా రాములు, టిడిపి పిఓ రవీంద్రారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, పుల్లలచెరువు జడ్పీటీసీ వాగ్యా నాయక్, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, ఏపిఓ మురళి, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, డిఎల్‌డిఓ సాయికుమార్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చీరాలలో మేఘన మెడికల్స్ ప్రారంభం

ప్రజాశక్తి-చీరాల



మెడికల్ షాపును ప్రారంభిస్తున్న డాక్టర్ జీవన్

అన్ని రకాల మందులను ఒకే చోట ఏర్పాటు చేసి చీరాల ప్రాంత వాసులకు అందించాలని సంకల్పంతో ఏర్పాటుచేసిన శ్రీ మేఘన మెడికల్స్ ని శుక్రవారం ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ జీవన్ దంపతులు మరియు శ్రీ రామా మెడికల్స్ నిర్వాహకులు హేమంత్, ప్రముఖ వైద్యులు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్.డీ.ఓ. కే.సునీత, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బోనిగల జైసన్ బాబు, చీరాల గ్రామీణ సిఐ మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

11న విశ్వనాథునికి నృత్య నీరాజనం

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక సి.వి.యన్. రీడింగ్‌రూమ్ ప్రాంగణంలో ఈ నెల 11న శనివారం సాయంత్రం ఆరు గంటలకు చందు నృత్య అకాడమీ చిన్నారులతో కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు నృత్య నీరాజనం జరుగుతుందని నిర్వాహకులు త్రోవగుంట చందు, కళామిత్రమండలి జాతీయ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు, కోవెలకుంట్ల బాలకోటయ్య, జి సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వనాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆణిముత్యాల్లాంటి చిత్రాలైన శంకరాభరణం, సాగరసంగమం, సిరిసిరి మువ్వ, స్వాతిముత్యం, స్వర్ణకమలం, స్వయంకృషి, సిరివెన్నెల, ఆపద్బాంధవుడు వంటి కమనీయ అపురూపమైన చిత్రాలలోని పాటలను ఎంచుకొని ఆయనకు సుమారు 50 మంది చిన్నారులు తమ నృత్యాలతో నీరాజనాలు అందిస్తారని పేర్కొన్నారు.

శివం ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

ఏఎస్పీ అశోక్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు

సమాజ హితం కోసం శివం ఫౌండేషన్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు అన్నారు. గురువారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద శివం ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఏఎస్పీ అశోక్‌బాబు మాట్లాడుతూ నిత్య అన్నదాన సంచార వాహనం ద్వారా నగరంలోని పలు ప్రాంతాల్లో 220 రోజులుగా నిరంతరాయంగా అనాథలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. వీరి సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్య అతిథుల మధ్య శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి కుమార్తె నిత్య భ్రమరాంబ కేక్ కట్ చేశారు. అనాథలకు, యాచకులకు అన్నదానం చేశారు.



మాట్లాడుతున్న ఏఎస్పీ అశోక్‌బాబు

నిస్సహాయులకు 60 వేల ఆర్థిక సాయం..

వైద్య సహాయం కోసం సాయం కోరిన ఐదుగురికి రూ.30 వేలను, బాక్సింగ్ క్రీడాకారుడికి రూ.30 వేలను ఏఎస్పీ ద్వారా అందించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ప్రజా రచయిత డాక్టర్ మొగిలిదేవ, సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, కోసూరి శ్రీదేవి, నైనాల వేణు, కొమ్మి రమణయ్య, రాయపాటి జగదీష్, చౌదరి, షేక్ సర్దార్ బాషా, రవి, నల్లూరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.